

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 09, మే 2025 పేజీలు - 8


## రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా

# అర్హులందరికీ 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా, నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయంతో కట్టించి ఇస్తామన్నారు. భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని అన్నారు. జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు. భూ బారతిలో పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కు లు కల్పించనున్నామన్నారు. మిగతా 3లో

## ప్రపంచ సుందరీమణుల పర్యటనల కోసం ఘనంగా ఏర్పాట్లు

### - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్న్యూస్ : మిస్ వరల్డ్ రాక ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి అని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. దేవాదాయ శాఖ సంచాలకులు, యాదగిరిగుట్ట కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీన జిల్లాలో ప్రపంచ సుందరి మణులు పర్యటిస్తున్నందున సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర దేవాదాయ శాఖ సంచాలకులు యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్రావు, డిసిపి ఆకాంక్ష్ యాదవ్తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. ఈ పోటీల్లో ప్రపంచ సుందరీమణులు పర్యాటక ప్రాంతాల సందర్శన, పర్యాటక ప్రాంతాల సందర్శనను పురస్కరించుకొని ఘనంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. తెలంగాణ లోనే అత్యంత ప్రాముఖ్యత కలిగి ఆధ్యాత్మికతను సంతరించుకున్న యాదగిరిగుట్ట, ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో వారి గుర్తింపు పొందిన పోచంపల్లిలలో ఏర్పాట్లు పట్టిష్టంగా చేపట్టాల న్నారు. యాదగిరిగుట్టను ఆర్చీలతో, స్వాగత తోరణాలుతో ఆయా మార్గాలను అందంగా తీర్చిదిద్దాలని విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. చేనేత వస్త్ర సాంప్రదాయానికి వేదికగా నిలిచిన పోచంపల్లి సాంస్కృతికి సాంప్రదాయాలకు పుట్టిల్లు అని, ఏమాత్రం లోటు రాకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముందుగా మిస్ వరల్డ్ పర్యటించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, మిగతా 3లో

# వెలవెల బోయిన వెల్ నెస్ సెంటర్

### మందులు లేక ఉద్యోగుల, పెన్షనర్లు, పాత్రికేయుల ఆరోగ్య పథకం

### ఫిజీషియన్, డెంటల్ డాక్టర్ లేక వేసవిలో ఇబ్బందులు పడుతున్న పెన్షనర్లు





**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు, పాత్రికేయులకు ఆరోగ్య పథకం కింద పలు మందులను అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్లో గత రెండు నెలలుగా మధుమేహ వ్యాధికి సంబంధించిన మందులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వము పెన్షనర్లకు ఉద్యోగులకు పాత్రికేయులకు ఆరోగ్య పథకం కింద కావాల్సిన మందులను ప్రతినెల అందజేసేవారు. కానీ వెల్ నెస్ సెంటర్లో ఫిజీషియన్, డెంటల్ డాక్టర్ లేక, కాంట్రాక్ట్ కింద నియామకం చేసుకున్న ముగ్గురు డాక్టర్లతో వెల్ నెస్ సెంటర్ నడుస్తుంది. ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు ఫిజీషియన్కు చూయించుకోవాలనుకున్న డాక్టర్ లేకపోవడంతో పెన్షనర్లు, ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం ఆరోగ్య పథకం కల్పిస్తున్నప్పటికీ వెల్నెస్ సెంటర్లో మందులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా డెంటల్ డాక్టర్ లేక పంటి సమస్యలతో కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వెల్నెస్ సెంటర్కు జిల్లా కలెక్టర్ చైర్మన్ అయినప్పటికీ ఏ ఒక్కరోజు కూడా వెల్ నెస్ సెంటర్కి వచ్చి ఎంతమంది ఫిజీషియన్లు ఉన్నారు, సీనియర్ డాక్టర్లు ఉన్నారా...? ఉద్యోగుల పెన్షనర్లకు పాత్రికేయులకు సక్రమంగా వైద్య సేవలు, మందులు అందుతున్నాయా వీటితోపాటు నెలల మందులు అందుతున్నా యని తెలుసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. వెల్ నెస్ సెంటర్ ఇన్చార్జి డాక్టర్ లావణ్యను వివరణ కోరగా తాము ఇండెంట్ పెట్టినప్పటికీ పైనుండి మందులు సరఫరా చేయడం లేదని చేతులెత్తేస్తున్నారు. పెన్షనర్లకు మధుమేహ వ్యాధి టాబ్లెట్స్ లేక ప్రతిరోజు వెల్ నెస్ సెంటర్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వెల్నెస్ సెంటర్ పై దృష్టి సారించాలని ఉద్యోగులు, పెన్షనర్లు, పాత్రికేయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రైవేట్ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందుండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. గురువారం కోదాడ పట్టణంలో రావురు శివప్రసాద్ బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఇక్కడ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం కావడం అభినందనీయమన్నారు. హుజుర్‌నగర్, కోదాడ ప్రాంతాలకు చెందిన వారికి అందుబాటులో కార్పొరేట్ ఆసుపత్రి ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ టార్గెట్ లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రముఖ లఘు చిత్ర దర్శక నిర్మాత తిరుప్ ఏర్పుల దర్శకత్వంలో నిర్మిస్తున్న పోలీస్ టార్గెట్ లఘు చిత్రం పోస్టర్ ను డిసిసి ఉపాధ్యక్షులు, కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య చిత్ర బృందం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడకు చెందిన డైరెక్టర్ తిరుప్ ఏర్పుల ఎన్నో సందేశాత్మకమైన చిత్రాలను నిర్మించి ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందుతున్నారని అంతేకాకుండా కోదాడ నుండి అనేకమంది కళాకారులను తయారు చేశారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ టార్గెట్ లఘు చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతా బాబు, పంది తిరపయ్య, నాగరాజు నటీనటులు చిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మునుగోడు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన ఎంపల్ల నరేష్ (30)అనే యువకుడు తన బైక్ పై నల్గొండకు వెళ్తుండగా గుండ్లోరిగూడెం అడ్డ రోడ్డు నుండి గూడపూర్ మధ్యలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే యువకుడు మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్నీ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల వివరాలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

## – బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

## – కొలిచిన వారికి కొంగుబంగారం కేదారేశ్వర స్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కోతులారం గ్రామంలో ఈనెల 8, 9, 10 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు దేవాలయ కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను బుదవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హైదరాబాదులోని సచివాలయంలో ఆవిష్కరించినారని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని అతి పురాతనమైన శివాలయము అయినా శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి దేవస్థాన తృతీయ బ్రహ్మోత్సవాలు నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి తృతీయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. నల్గొండ జిల్లా, మునుగోడు మండలం కోతులారం గ్రామంలో, ఉన్న శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర ఆలయానికి 400 సంవత్సరాల పూర్వ చరిత్ర ఉండడం చాలా గొప్ప విషయమని ఈ దేవాలయం భవిష్యత్తులో నల్లగొండ జిల్లాలోనే కాక తెలంగాణలోనూ దివ్య క్షేత్రంగా మారనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మునుగోడు ఇసుక ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షునిగా యాట రామస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం ఇసుక ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన యాట రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ట్రాక్టర్ యజమానులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. పెరిగిన డీజిల్ ధరలకు అనుగుణంగా ట్రాక్టర్ యజమానుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానాని తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన యూనియన్ నాయకులకు ట్రాక్టర్ యజమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎంపల్ల ఇద్దయ్య, కార్యదర్శిగా మేడబోయిన స్వామి, కోశాధికారిగా దొమ్మాటి రాజు, కార్యవర్గ సభ్యులుగా జక్కలి స్వామి, దొమ్మాటి నాగరాజు, యాసరాని నరసింహ, దొమ్మాటినం రమేష్, జిట్టగోని ఎంకన్న, సంపంగి కోటిలు ఎన్నికయ్యారు. అనంతరం ట్రాక్టర్ యజమానులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పశు వైద్యశాల శాఖ సరిహద్దు తనిఖీ పరిశీలన

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : హిల్‌కాలనీ నాగార్జునసాగర్‌లోని పశువైద్యశాలను అదేవిధంగా అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న పశుసంవర్ధక శాఖ తనఖీ కేంద్రాన్ని నల్గొండ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.రమేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగాస్థానిక పశు వైద్యశాలలో రికార్డులను పరిశీలించి అనంతరం ఆసుపత్రి గదులను పరిసరాలను పరిశీలించారు. పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పశువుల



యజమానులకు వివరించాలని స్థానిక పశు వైద్యాధికారి కేశవ్ అజ్మీరాకు సూచించారు. పశువులకు అందిస్తున్న వైద్య సేవలు మందుల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, పశువైద్యశాలకు క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని తెలిపారు. ఆ తర్వాత కొత్త బ్రిడ్జి వద్ద ఉన్న పశుసంవర్ధక శాఖ తనిఖీ కేంద్రాన్ని పరిశీలించి పశువుల రవాణా పట్ల పశుసంవర్ధక శాఖ అధికారులు, నిరంతరం తనిఖీలునిర్వహించాలని అనుమతి పత్రాలు లేకుండా పశువులను తరలిస్తే కేసులు నమోదు చేయాలని పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

# సమ్మె నోటీస్ ఇచ్చిన సివిల్ సప్లయి హమాలీ కార్మికులు

## – ఎండి ఇమ్రాన్

భువనగిరి, మేజర్‌న్యూస్ : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మండిపడ్డారు.గురువారం మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీస్ ను సివిల్ సప్లయి డి.ఎం డి. హరి కృష్ణ కు సమర్పించారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్మికులకు ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా కుదించడం వలన దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీలకు ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం లేకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.కావున నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో హమాలీలు ఎగుమతి దిగుమతి పనులు నిలుపుదల చేసి సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ముదిగొండ బస్వయ్య,కొండమడుగు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడాలి

## సిఐ శీను నాయక్



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : సాగర్ పట్టణంలోని ప్రజలందరూ ఐక్యంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడాలని సాగర్ సిఐ శీను నాయక్ కోరారు, గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ మతాల చెందిన పెద్దలతో సామరస్య సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాకిస్తాన్ కి భారతదేశానికి మధ్య జరుగుతున్న ఘర్షణలు నేపథ్యంలో ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండాలని ఎటువంటి బూటకపు ప్రచారాలను నమ్మకూడదని ఎవరైనా మతాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలలో పోస్టింగ్స్ పెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, ఇంకా ఎవరైనా నిరసనలు ధర్నాలు ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు, ప్రస్తుతం దేశంలోని ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండి మన భారతదేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సాగర్ ఎస్సై సంపత్ వివిధ సంఘం పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

# ప్రపంచ సుందరీమణుల పర్యటనల కోసం ఘనంగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆయా ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు.పోలీస్ శాఖ అధికారులు మాక్ డ్రిల్ చేపట్టాలని సూచించారు. నీటి ఇబ్బందులు తలెత్తరాదని మున్సిపల్ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని, మరమ్మతులు చేపట్టాలన్నారు. యాదగిరిగుట్టలో ఎగ్జిట్, ఎంట్రన్స్ వాటిపై ప్రధాన దృష్టి పెట్టాలని, ఎక్కడా లోటుపాట్లు జరగరాదన్నారు. సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాటరీ వాహనాలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు నిర్వహించే విధంగా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు పనిచేసే విధంగా పర్యవేక్షించాలన్నారు. రోప్‌తో పోలీస్ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని పర్యటన ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో గుర్తింపు పొందిన ప్రాంతాలలో హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగా జెసిబి సిద్ధం చేసుకోవాలని, చెత్తా చెదారం తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన తక్షణ చర్యలు తీసుకునేల సిబ్బంది అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ, ఫైర్ స్టేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని యాదగిరిగుట్ట పోచంపల్లిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించాలన్నారు. మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు. పర్యటన యావత్తు విజయవంతంగా నిర్వహించేలా అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, భువనగిరి, చౌటుప్పల ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి భువనగిరి, చౌటుప్పల, యాదగిరిగుట్ట ఏసీపీలు, జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి)

భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ భారతిలో నకిరేకల్ మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి, వారి స్వార్థం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని,తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలికంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని అన్నారు. గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజకవర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80% డైట్ చార్జిలను పెంచామని, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్ పీజీ కనెక్షన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం,మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు. అదేవిధంగా మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో ఒకటి భూ భారతి ,మరొకటి ఇందిరమ్మ ఇండ్లు అని,ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు ఇస్తున్నారన్నారు. అట్లడుగున ఉన్న పేదవారికి ఇల్లు ఇవ్వాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. రెండవ విడత మొదటి విడత రానివారందరికీ ఇండ్లు వస్తాయని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తున్నామని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి రెండు వందల ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారిని ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిన తర్వాత జాబితా రూపొందించామని, ఆ జాబితాను ఇన్చార్జి మినిస్టర్ ఆమోదంతో లబ్ధిదారులకు ఇస్తున్నామని చెప్పారు. ఇద్దరమ్మ ఇండ్లు అత్యంత పేదవాడికి ఇవ్వడం జరుగుతుందని, నల్గొండ జిల్లాలో 167 మందికి లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో మొదటి విడత నిధులు జమ అయ్యాయని, రెండవ విడతన పిల్లర్ల వరకు వచ్చిన వారికి 2 లక్షల రూపాయలు వేయడం జరుగుతుందని, ఇందిరమ్మ బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరు అపోహ పడవద్దు అని ,ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో చాలామంది గ్రామకంఠంలో ఇండ్లు నిర్మించుకొని ఏండ్ల తరబడి నివాసం ఉంటున్నామని దరఖాస్తులు వస్తున్నాయని,వారి సమస్య పరిష్కారానికి ఆ విధంగా వారు వాంగ్మూలం ఇస్తే న్యాయమైన వారికి అనుమతి ఇస్తామని, అలాగే యల్ వన్, ఎల్ టు లో పేర్లు రాలేదని సందేహాలు ఉన్నాయని, వాటన్నింటిని తీరుస్తామని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా కేటాయించాలని, తహసిల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంజూరు చేయాలని, గతంలో ఎస్ఎల్ బిసీ కోసం తీసుకోన్న భూముల సమస్యను పరిష్కరించాలని, అలాగే ఇనుపాముల గ్రామంలో ఒకే వ్యక్తిపై 50 నుండి 100 ఎకరాలు లెక్కించడం జరిగిందని, దానిని సరిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదలు ఇండ్లు లేక జాగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ,పేదలకే సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరారు. మరో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వ హయాంలో 20 సూత్రాల పథకాన్ని తీసుకురావడం జరిగిందని ,సీలింగ్ యాక్ట్ ను తీసుకొచ్చి బలహీన వర్గాలకు మేలు చేసిందని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ శంబయ్య మాట్లాడారు. డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం**



చిట్యాల, మేజర్‌న్యూస్ : పేదవాళ్ల ఆరోగ్యం కాపాడడం ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో గురువారం వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఓర్సు యాదయ్య ముప్పై ఆరు వేలు, శిరస్సు అండాలు అరవై వేలు, మురాల రజిత ముప్పై ఎనిమిది వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల నరసింహ, గుండెబోయిన వీరమల్లు, గుత్తా రవీందర్ రెడ్డి ,మల్లయ్య, గుండెపురి లింగస్వామి ,ఏర్పుల ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అరూరి వీరయ్యకు నివాళులర్పించిన దైవ రవీందర్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం లోని వెలిమినేడు గ్రామ మాజీ సర్పంచ్ అరూరి వీరయ్య అనారోగ్య కారణంతో బుధవారం మరణించగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరూరి వీరయ్య రెండు పర్యాయాలు గ్రామ సర్పంచ్‌గా, పిఎసిఎస్ చైర్మన్‌గా, పర్సన్ ఇన్చార్జిగా గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన కుమారులు శ్రీశైలం నరసింహ లను ఓదార్చారు. ఆయన వెంట వెంకటేశం, నరేందర్, శ్రీను, సత్తయ్య గౌడ్, దోర్నాల రామచంద్రం, సతీష్, యాదగిరి ,మహేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీ బాల నరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

**ఆవిష్కరించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**



చిట్యాల, మేజర్‌న్యూస్ : శ్రీ బాల నరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవం కరపత్రాలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదగా గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, బాల నరసింహ గుడి చైర్మన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, బొప్పాలి రామిరెడ్డి, పాల శివకుమార్, పోకల యేసు రత్నం, కొసనం అశోక్, దేశపాక రాజేష్, చిత్రగంటి శ్రీను, రుద్రారపు లింగస్వామి, ఆలయ డైరెక్టర్లు నల్ల మహేందర్ రెడ్డి, బూడిద లింగస్వామి, బెల్దే నర్మదా సత్యనారాయణ ,ఆమనగంటి నరేష్ ,గజ్జల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ముందు అత్తా, కోడళ్ళ దీక్ష

**- నార్కట్‌పల్లిలో ఘటన**

**బాధ్యులను అరెస్టు చేయాలని పాలడుగు ప్రభావతి డిమాండ్**



చిట్యాల, మేజర్‌న్యూస్ : పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకొని కలిసి ఉంటామని నమ్మించి మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బద్దుల మల్లేష్ ఆర్టీసీ మెకానిక్ భార్య యాదమ్మ ను, మల్లేష్ కుమారుడు బత్తుల మహేష్ ఇతని భార్య దుర్గా మల్లేశ్వరి మూడు సంవత్సరాల పాపతో సహా ఇంటి నుండి ఇంటివేశారని అత్త యాదమ్మ కోడలు దుర్గా మల్లేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు వీరు తమకు న్యాయం జరగాలని అత్తా ,కోడలు ఇద్దరు తాళం వేసి ఉన్న ఇంటి ముందు నిరసన కు దిగారు వీరి న్యాయమైన డిమాండ్లకు ఐద్వా సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. పోలీసులు తండ్రి కొడుకులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట సరోజన, నాగమణి, కొత్త లక్ష్మమ్మ, బాల్నరసమ్మ, రేణుక, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన విద్యాధికారి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి సైదా నాయక్ గురువారం సందర్శించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న ఇండోర్ గేమ్స్, కంప్యూటర్ విద్య, డ్రాయింగ్, డ్యాన్స్ మొదలైన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎండ బారిన పడకుండా చల్లటి వాతావరణం లో వివిధ రకాల అంశాల పట్ల తగిన మెలకువలు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణ శిబిరం ఇన్చార్జ్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి రాజన్నను విమర్శించే స్థాయి కూసుకుంట్లకు లేదు




**- ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**

**- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నిరాదరణ ఆరోపణలు**

**- శిలాఫలకాలు ఎక్కడ కూల్చలేదు**

**- కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేయదు**

**- మునుగోడు పాత్రికేయుల సమావేశంలో చైర్మన్**

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజల మనిషి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ విమర్శించే స్థాయి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లకు ప్రభాకర్ రెడ్డికి లేదని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడులో అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరాదరణ ఆరోపణలు చేస్తున్నారన్నారనీ విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శిలాఫలకం ఎక్కడ కూల్చలేదనీ ఒక కోటి 50 లక్షల రూపాయల తన సొంత నిధులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధునీకరించరాన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పక్కా ప్రణాళికలతో ఏర్పాటుచేసిన క్యాంపు కార్యాలయం చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయినట్లుగా మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేయదు అన్నారు. హైదరాబాద్‌కు దీటుగా మూడు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతినిత్యం అధికారులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే నాలుక చిరేస్తాం ఖబర్దార్ అని హెచ్చరించారు. చిల్లర రాజకీయాలు చేసే బిఆర్ఎస్ పార్టీ నాయకులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేరని హితవు పలికారు. ఎమ్మెల్యే పదవి పోయిందని అక్కస్సుతోనే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే చిల్లర రాజకీయాలు మానుకోవాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకులని గ్రామాలలో తిరగనియ్య రని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. వంద మంది ఎమ్మెల్యేలను మునుగోడు నియోజకవర్గం కాళ్ళ ముందర తీసుకువచ్చిన ఘనత రాజగోపాల్ రెడ్డిదే అన్నారు. హైదరాబాద్‌కు దీటుగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకెళ్తున్న రాజన్నను విమర్శించడం బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ప్రతినిత్యం పార్టీలకతీతంగా నియోజకవర్గంలో పనిచేసే నాయకుడు రాజగోపాల్ రెడ్డి అన్నారు. నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ఆయన లక్ష్యం అన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించడం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తి కావస్తుంటే కొనుగోలుపై మాట్లాడడం హాస్య స్పదంగా ఉందన్నారు. కరోనా సమయంలో 7 నుంచి 8 కోట్లు రూపాయల తన సొంత నిధులు వెచ్చించి ఆపదలో ఉన్న ఆదుకున్న నాయకుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. విలేకర్ల సమావేశంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, హైమద్, రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, పట్టణ అధ్య క్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, స్థానిక మాజీ సర్పంచ్‌లు మీర్యాల వెంకన్న, యాదగిరి, మాదగోని రాజేష్ గౌడ్,సీనియర్ నాయ కులు శ్రీనివాస్, మందుల బీరప్ప, నకిరికంటి యాదయ్య, గోపగోని పాపయ్య, జెనిగల ముత్యాలు, కాశయ్య,మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్, నాగరాజు పాల్గొన్నారు.

## భూసమస్యల సత్వర పరిష్కారానికై రెవిన్యూ సదస్సులు

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్**

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. భూభారతి పైలట్ ప్రాజెక్టు రెవిన్యూ సదస్సులో భాగంగా గురువారం మండలంలోని వెలిదండ జడ్‌పిహెచ్ఎస్‌లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి రైతుల నుండి ఆర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులలో భేటీ అయ్యే వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధి విధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవిన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీద నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మండలంలో కొనసాగుతున్న రెవిన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగతా మండలాల్లో గల అన్ని రెవిన్యూ గ్రామాలలో భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గానుగబండ రెవిన్యూ సదస్సును జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించారు. గానుగబండ రెవిన్యూ సదస్సులో 69 దరఖాస్తులు రాగా, వెలిదండలో జరిగిన రెవిన్యూ సదస్సులో 269 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. సదస్సుల కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఏవో రాజేందర్‌రెడ్డి,తహసీల్దార్ కవిత, ఏఆర్ఐ రాంబాబు,ఎంఆర్ఐ ప్రవీణ్, ఇతర అధికారులు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సూర్య కథనానికి అపూర్వ స్పందన



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండలంలోని రోళ్లవారిగూడెంలో సూర్య కథనానికి స్పందించిన గ్రామ కార్యదర్శి మచ్చ నరసింహా వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా రోళ్లవారిగూడెంలో మురికి కూపమైన మంచినీటి బావి గ్రామపంచాయతీ సిబ్బందిచే శుభ్రం చేయించి బ్లీచింగ్ స్ప్రే చేయించడం జరిగింది. గ్రామంలో తీవ్ర మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపడుతామన్నారు. అదే విధంగా గ్రామంలోని ఇంటి పన్నులు కట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కార్యదర్శి అన్నారు. ప్రస్తుతం తమ జీతం నుండి అత్య వసర పనులు అయిన వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు, నీటి మోటార్ రిపేర్‌లు, పైపులైన్ లీకేజీలు, బ్లీచింగ్ పౌడర్‌కు ఖర్చులు చేస్తున్నామని ప్రభుత్వం నుండి నిధులు రాగానే మిలిగిన పనులు చేపడుతామని తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

**- మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు**



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపల్ కార్యాలయం నందు ఇన్చార్జి కమిషనర్‌కి ఇందిరమ్మ గృహాల కోసం అప్లికేషన్ చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేయాలని గత ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతిలో తీయడం జరిగింది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ సభ్యులు అని కాంగ్రెస్ కార్యకర్తలను పెట్టి వారు నిర్ణయించిన పేర్లనే ఫైనల్ చేయడం జరుగుతుంది అని ఆ విధంగా చేస్తే సామాన్య ప్రజలు నష్టపోవడం జరుగుతుంది. కావున వీటి మీద ఎంక్వయిరీ చేసి అర్హుల అందరికీ ఇవ్వాలని కోరడం జరిగింది. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు గత ప్రభుత్వంలో ప్రతినిలవారీగా జీతాలు అందేవి కానీ, ఈ ప్రభుత్వంలో గత రెండు నెలల నుండి వారికి జీతాలు ఇవ్వడం లేదు కావున వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని జీతాలతో పాటు గత ప్రభుత్వంలో మూడు నెలలకు ఒకసారి సబ్బులు, గ్లౌజులు వారికి ఉపయోగపడే వస్తువులను ఇచ్చేది కానీ ఈ ప్రభుత్వంలో అందియ్యడం లేదు. కావున వాటిని కూడా వెంటనే ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇటపోయిన గోపాల్, చిన్న మహేష్, కాజా అజీముద్దీన్, దిడ్డికాడ భగత్, తుమ్మల పాండు, తాడూరు బిక్షపతి, తాడం రాజశేఖర్, వెల్దుర్తి రఘునందన్, నిన్నబోయిన జాంగిర్, బర్రె రమేష్, కాజం, అంజద్, రహీం, సురేష్, నాగరాజు, ఈరేకార్ నాగరాజు, సత్యనారాయణ, ప్రవీణ్, మనీష్, ఆకాష్, గణేష్, నరసింహారెడ్డి, మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజల పై ఉండాలి

## - మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : పెద్దమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండి పాడిపంటలు పండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని సర్నేని గూడెం (అంబబావి గూడెంలో) వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహలను ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, బద్దుల రమేష్ యాదవ్, బొక్క మాధవరెడ్డి, ధర్నే రాణి, సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, ఎస్.కె చాంద్, బత్తుల వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి, ధర్మే భాస్కర్, దామోదర్, మల్లేశం, ఐలయ్య, పిట్ట మహేందర్ రెడ్డి, నోముల లింగస్వామి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో అన్నదానం గొప్పది


## - సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : అన్ని దానాలలో అన్నదానం గొప్పదని సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అమ్మానాన్న అనాధాశ్రమంలో సిరిపురం గ్రామానికి చెందిన కట్ట బాల్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా అమ్మానాన్న చౌటుప్పల్ లోని అనాధాశ్రమం వద్ద కుమారుడు, కోడలు కట్ట వెంకట నరసింహారెడ్డి మాలతి కుమార్తె, అల్లుడు అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి భార్య కట్ట పుష్పమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కూతురు గుత్త శాంతమ్మ, మనవడు గుత్తా శివమణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి ఆశీర్వాదం

నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : నీర్నాముల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారత సైనికుల ధైర్యానికి, సంకల్పానికి

# "ఆపరేషన్ సింధూర్" ఓ చిరస్మరణీయం

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారత సైనికుల ధైర్యానికి, సంకల్పానికి "ఆపరేషన్ సింధూర్" ఓ చిరస్మరణీయ ఘట్టమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 ఏప్రిల్‌లో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది హిందూ యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్‌ను ప్రారంభించిందన్నారు.ఇది పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని నిర్వహించబడింది అన్నారు.ప్రధాని మోదీ చేపట్టిన ఒక ముఖ్యమైన సైనిక ఆపరేషన్ అన్నారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాల్లో ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేశారన్నారు. "సింధూర్" అనేది భారత సాంప్రదాయంలో వివాహిత మహిళల నుదిటిపై ఉండే ఎర్రటి రంగు. ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టడం వెనుక ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ ఉగ్రవాద దాడుల వల్ల భర్తలను కోల్పోయిన మహిళలకు న్యాయం చేయాలనే సంకల్పంతో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ గొప్ప మాటలతో కాదు చేతలతో సమాధానం చెప్పారన్నారు. ఈ ఆపరేషన్‌ను మహిళా సైనికాధికారులు కర్నల్ సోఫియా ఖురేషి మరియు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ప్రకటించడం విశేషం అని హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాదం అంతమయ్యే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు ఇకనైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకోవాలని ఉగ్రవాదులకు స్థావరాలను కల్పించడం మానేయాలని హీతువు పలికారు.

# దానల్లోకెళ్ళ అవయవదానం గొప్పది

## - నేత్రదాతకు నివాళులు

## - ఘనంగా సంస్మరణ సభలో అత్త మామలు సైతం దేహదానంకు అంగీకారం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : అన్ని దానాళ్ళోకెళ్ళ అవయవదానం గొప్పదని పలువురు ప్రతినిధులు పిలుపునిచ్చారు. మాల్ వెంకటేశ్వరనగర్ గ్రామంకు చెందిన జూపల్లి .ప్రభాకర్ 28-5-24న మృతి చెందగా ,సదాశాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభాకర్ సంస్మరణ సభను మృతుని నివాసంలో నిర్వహిం చారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నేత్ర, దాతకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్, జాతీయ కార్యదర్శి లింగమూర్తి నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించారు. అపోహలు, మూఢనమ్మకాలు వీడి అందరూ ముందుకు రావాలని కోరారు. మృతుని భార్య సుజాత, కూతురు అంజలి, కుమారుడు సాయి తేజ్ దుఃఖంలో కూడా ప్రభాకర్ నేత్రాలను దానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని కొని యాడారు. అల్లుడు ప్రభాకర్ స్ఫూర్తిగా వారి అత్త మామ హేమలత - వీర సోమయ్య నేత్ర అవయవ, శరీరదానాలకు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. మృతుడు ప్రభాకర్ ను స్మరించుకుంటూ వేదికపై కళాకారుల బృందం పాటలు వింటూ కుటుంబ సభ్యులతోపాటు పలువురు కంటతడి పెట్టారు. శివలింగం, ప్రభాకర్, రవీంద్ర చారి, కీసరి మోహన్ రెడ్డి, ప్రభాకర్ స్నేహితులు, బంధువులు ఉన్నారు.



# బూత్ కమిటీని పటిష్ట పరచాలి

## - తూటుపల్లి రవికుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘటన - సంరచనా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు తూటుపల్లి రవికుమార్ హాజరై జిల్లా కోర్ కమిటీ సభ్యులతో మండల సంఘటన కమిటీలు, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించి, బూత్ స్థాయి పటిష్టం చేసే విధంగా మండల కమిటీలు వేయాలని రాబోవు స్థానిక ఎన్నికలలో బిజెపి విజయం సాధించే విధంగా గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, సంరచనా జిల్లా ఇంచార్జ్ మూగ జయశ్రీ మాట్లాడుతూ ప్రతీ మండల కమిటీలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని, మండల కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో బీజేపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడల శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా పదాధికారులు పట్నం శ్రీనివాస్, కాదురి అచ్చయ్య, కొప్పుల యాదిరెడ్డి, పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి, భువనగిరి పట్టణరత్నపురం బలరాం, భువనగిరి మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి, యాదగిరి గుట్ట మండల అధ్యక్షురాలు మహేశ్వరి, రాజపేట్ మండల అధ్యక్షులు మేకల రమేష్, వివిధ మండల అధ్యక్షులు, మండల ప్రభరీలు, వివిధ మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలోని వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరిత పుష్పమాలలను, పట్టు పితాంబరాలను మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తీసుకొని వచ్చి శ్రీ స్వామివారికి తోమాల సేవలో పుష్పమాలలను, మెల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది. స్వర్ణగిరి క్షేత్రంలో అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు మూడువేల మందికి పైగా భక్తులకు నిత్యాన్న ప్రసాదాన్ని అందించినారు. ఈ క్షేత్రాన్ని పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలింపు

## - మానవత్వం చాటుకున్న దైద రవీందర్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో గురువారం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది అదే సమయంలో అటుగా వెళుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదస్థలంలో తీవ్ర గాయాలతో రక్తమోడుతున్న క్షతగాత్రులకు ధైర్యం చెప్పి వారిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ పిలిపించి ఆసుపత్రికి తరలించే వరకు అక్కడే ఉండి మానవత్వం చాటుకున్నారు.

### ప్రచారాలతో మాయ చేసి మోసం చేస్తున్న

# ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారు

**- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**- ధ్వంసం చేసిన శిలాఫలకాలను పునరుద్ధరించాలి**

**- ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలకు వడ్డీతో సహా చెల్లిస్తాం**

**- బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన ర్యాలీ**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రచారాలతో మాయ చేసి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారనీ మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన క్యాంపు కార్యాలయాన్ని తొలగించడం నిరంకుశ పాలనకు నాంది అని విమర్శించారు.మునుగోడు క్యాంపు కార్యాలయాన్ని నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మించాననీ, ఇప్పుడు ఆ కార్యాలయంపై నా పేరు ఉన్న శిలాఫలకాన్ని తీసేసి, తన పేరుతో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొత్తదాన్ని పెట్టడం కక్ష సాధింపు చర్యనని ఆరోపించారు. ఇది సార్వత్రిక ప్రమాణాలకు వ్యతిరేకంగా, పూర్తిగా నిరంకుశంగా చేసిన పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ రథోత్సవ వేడుకలకు మండల కేంద్రంలో పెట్టిన తోరణాలను తొలగించడం చిల్లర చేష్టలకు నిదర్శనం అన్నారు. గ్రామాల్లో నా హయాంలో వేసిన శిలాఫలకాలను కూల్చివేయడం ఓర్వలేనీ తనం విమర్శించారు. “బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గుర్తుగా వేసిన శిలాఫలకాలను గ్రామాల్లో తొలగిస్తున్నారు. ఇది రాజకీయ కక్షసాధింపు తప్ప మరేమీ కాదన్నారు. ఈ చర్యలు ప్రజలే చూసి తీర్పు చెబుతారని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. ఇళ్లను తొలగించి రోడ్డు పనులు ఆపేసారనీ ఇది అభివృద్ధి కాదు నాశనానికి తొలి మెట్టన్నారు. మునుగోడులో రోడ్డు విస్తరణ పేరుతో ఇరువైపులా ఇళ్లను కూల్చేశారు. కానీ తర్వాత రోడ్డు పనులు నిలిపివేశారు. ఇది అభివృద్ధి కాదు ప్రజల జీవితాల మీద గిమ్మత్తు చేయడం అని మండి పడ్డారు.బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమే విమర్శించారు. పోలీసులు ప్రభుత్వ ఏజెంట్లలా కాకుండా న్యాయబద్ధంగా వ్యవహరించాలనీ సూచించారు. మంత్రి పదవి వస్తది కదా అనుకునే రాజగోపాల్ రెడ్డికి నియోజకవర్గం మీదే శ్రద్ధ లేదనీ ఎద్దేవ చేశారు. అనంతరం ఇంటర్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన మండల కేంద్రానికి చెందిన దుబ్బ విజయ భాస్కర్ రాధ దంపతుల కుమారుడిని అభినంది రూ. 10,000 ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, జిల్లా నాయకులు పోలగోనీ సైదులు గౌడ్, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య, పూల వెంకటేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ లు జంగిలి సాంబయ్య, మేకల శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ధోటి కరుణాకర్, బండారు శ్రీనివాస్, ఎల్లంకి యాదగిరి, ఎడవెల్లి సురేష్ కుమార్ ఏరా శరత్ బాబు ఐతగోని విజయ్, ఐతరాజు శ్రీశైలం, బోయపర్తి సురేందర్ బోయపర్తి సైదులు, ఎల్లంకి శ్రీశైలం దెందే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### దేశ మాజీ సైనికుడిగా


# ఆపరేషన్ సిందూర్‌కు నా సెల్యూట్

**- శత్రుసేనలపై సైన్యం వీరోచిత పోరాటం చూసి దేశం గర్విస్తుంది**

**- పాకిస్తాన్‌కు ఇదే సరైన గుణపాఠం**

**- యుద్ధ విమానాలలో పైలట్‌గా విధులు నిర్వర్తించిన నాకు ఒళ్ళు ఉడికిపోతుంది**

**- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి.



నాడు సైనికుడిగా సైనిక దుస్తులలో ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం చేస్తున్న పోరాటం అనన్యాసమాన్యమైనదని, ఈరోజుతో పోరాటం చేస్తున్న సైన్యానికి మాజీ సైనికుడిగా నా సెల్యూట్ చేస్తున్నానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం కోదాడలో ఓ ప్రవైట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశ సైనికులు చూపుతున్న ధైర్య సాహసాలు చూసి ఒక మాజీ సైనికుడిగా యుద్ధ విమానాలు నడిపిన పైలట్‌గా తన రక్తం ఉడికిపోతుందని అన్నారు. భారత ప్రభుత్వం,దేశ ప్రజల లక్ష్యసాధన కోసం త్రివిధ దళాలు పాకిస్తాన్‌లో, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో శత్రుసేనలకు చెందిన తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుదముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తుందని ఆయన కొనియాడారు. భారత వైమానికదళంలో పనిచేసిన అనుభవం తనకుందని,అందులో యుద్ధ విమానాల పైలట్ గా యుద్ధ సమయంలో పనిచేసిన అనుభవాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ అనుభవంతో చెబుతున్నా పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్గవాదాన్ని అణిచివేసేందుకు గాను త్రివిధ దళాలు సమర్ధవంతంగా, ఎంతో చాకచక్యంగా శత్రు శిబిరాలపై దాడులు జరిపి పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం నేర్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్క పౌరుడు దేశానికి సైన్యానికి అండగా ఉండాలన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో

## బోర్ మోటర్లు మంజూరు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ మండల కేంద్రంలో నీటి సమస్య ఉండడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే మండల కేంద్రానికి రెండు బోరు మోటర్లు మంజూరు చేశారు. మర్రిగూడ ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు అందించిన ఎమ్మెల్యే రాజన్నకు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ సెక్రటరీ యూసుఫ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్, ఎండి షాపు, చిలువేరు మహేష్, ఎండి బాబా, ఎడ్ల ముత్తయ్య, మర్రిగూడ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా వీరమల్ల వెంకన్న



నూతనకల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన వీరమల్ల వెంకన్న ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులు చిలకరాజు శ్రీను తెలిపారు.గురువారం అధ్యక్షునిగా ఎన్నికైన వెంకన్నకు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు. రజక సంక్షేమ సంఘం అభివృద్ధియే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల ప్రకాష్ ఆదేశాల మేరకు రజక సంక్షేమ అభివృద్ధికి సంఘ సభ్యులు కృషి చేయాలని కోరారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వెంకన్న మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులకు,వర్కింగ్ ప్రెసిడెంట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రజక సంక్షేమ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# అండర్ పాస్ నిర్మించాలని మంత్రికి వినతి



కోదాడ, మేజర్‌న్యూస్ : హలో కోదాడ పట్టణం నుండి వెళ్తున్న బైపాస్ పై శ్రీరంగాపురం వద్ద అండర్ పాస్ నిర్మించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు గురువారం కోదాడ వచ్చిన సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. తరచూ ప్రమాదాలు జరుగుతూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రికి తెలిపారు. సానుకూ లంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, దావల్ తదితరులు పాల్గొన్నారు.